



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 12 జూన్ 2025 పేజీలు 11


# భారతదేశము నా మాతృభూమి

▶▶ గుర్తు చేసుకుందాం ▶▶ మరిచిపోతున్న తెలుగు ప్రతిజ్ఞ ▶▶ ఇంగ్లీష్ మీడియం చదువులతో తెలుగంటని విద్యార్థులు

▶▶ కనీసం చదవలేని పరిస్థితి ▶▶ తెలుగు పుస్తకాలలోనూ ఆంగ్లంలోనే ప్రచురణ






8వ తరగతిలోని సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో ఆంగ్లంలో ప్రచురించిన ప్రతిజ్ఞ, జాతీయగీతం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 11) :** భారతదేశం నా మాతృభూమి... భారతీయులందరూ నా సహోదరులు అంటూ ప్రతి రోజు పాఠశాలలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేస్తారు. ప్రతిజ్ఞ విద్యార్థుల్లో దేశభక్తిని పెంచుతుంది.

జాతీయ గీతం జనగణమన రాసింది రవీంద్రనాథ్ ఠాగూర్. జాతీయ గేయం వందేమాతరం రాసింది బంకించంద్ర చటోపాధ్యాయ. మరి జాతీయ ప్రతిజ్ఞ అయిన భారతదేశము నా మాతృభూమి రాసింది ఎవరు ? అని చాలా మందిని అడిగితే వెంటనే సమాధానం చెప్పలేరు. విద్యార్థి దశలోని ప్రతి పాఠ్యపుస్తకం మొదటి పేజీలో జాతీయ ప్రతిజ్ఞ తెలుగులో ఉంటుంది. రచయిత పేరు మాత్రం గతంలో ఉన్న పుస్తకాలలో ఎక్కడా కనిపించలేదు. అందుకే చాలా మంది విద్యార్థులకు జాతీయ ప్రతిజ్ఞ అనేది ఉందని తెలుసు కానీ అది ఎవరు రచించారో తెలియదు. ఆయనే భారతీయుల గుండెల్లో దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటిన తెలుగు తేజం పైడిమర్రి వెంకట సుబ్బారావు

దాని రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు నల్గొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో 1916 జూన్ 10న ఆయన జన్మించారు. మిగతా 3లో

## బాల కార్మిక నిర్మూలనపై అవగాహన

-గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్ గౌతం పోట్రు ... మేడ్చల్ జిల్లా అధికారుల సమక్షంలో బాల కార్మిక నిర్మూలన దినోత్సవ పోస్టర్ విడుదల



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్, 11):**బాల కార్మిక నిర్మూలన దినోత్సవం-2025 సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు బుధవారం గోడ పత్రికను ఆవిష్కరించారు.

ఈ పోస్టర్ ద్వారా బాల కార్మిక నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “బాల కార్మికులు చదువులో చొరవ చూపేలా చేయడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరికి నైతిక బాధ్యత కూడా” అన్నారు. సమాజం భాగస్వామిగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి జేఎల్బీ హరిప్రియ, విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ కుమారి, జిల్లా సంక్షేమ అధికారిణి శారద, బాల రక్షక భవన్ కో-ఆర్డినేటర్ తిరుమలాదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు రేణుక, రవీందర్ రెడ్డి, ప్రత్యేక దత్తత ఏజెన్సీ మేనేజర్ అరుణ్ జంజల్, ఓఆర్డబ్ల్యూ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

8 బాల కార్మిక నిర్మూలన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌతం

## కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారికే పదవులు

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలి శివసేనారెడ్డి ▶▶ తుక్కుగూడ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ మీటింగ్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

2 లో



### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 11)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికిఅహర్నిశలు కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు . బుధవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7.30 కోట్ల రూపాయల నిధుల తో 2,3,5,6,7,13, 14 వార్డులలోని హిమగిరి నగర్ కాలనీ, పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పివిస్టి కాలనీ,



నర్సారెడ్డి కాలనీ పద్మశ్రీ హిల్స్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు రోడ్డు వైడనింగ్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కమిషనర్ శరత్ చంద్ర తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 2లో

## దొంగతనానికి వెళ్లి హత్య చేశారు...

- దొంగతనం గురించి గ్రామంలో ఎవ్వరికైనా చెప్తారేమోనని భయంతో హత్యకు కుట్ర - హత్యచేస్తుండగా అడ్డువచ్చిన తల్లిని పొడిచి చంపిన నిందితుడు - ఇద్దరు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు - కేసు వివరాలు వెల్లడించిన పరిగి డీఎస్పీ శ్రీనివాస్

3 లో



## గుడి నిర్మాణానికి శంకుస్థాపన



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 11) మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ గుడి నూతన నిర్మాణ పనులను మాజీ ఎంపిటిసి జంగయ్య, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ఇబ్బందులను ఎదుర్కొంటున్న గ్రామస్తులు అమ్మవారి ఆలయం నిర్మాణం చేపట్టాలని కృత నిశ్చయంతో అమ్మవారి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఆలయకమిటీ సభ్యులు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ప్రతి ఏటా బోనాల ఉత్సవాల సమయంలో అమ్మవారి ఆలయం లేకపోవడంతో ప్రజలు, భక్తులు,తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భక్తుల ఇబ్బందులనుదృష్టిలో పెట్టుకొని ఆలయ నిర్మాణం కు పూనుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి సబ్ రిజిస్ట్రేషన్ విశ్రాంత ఉద్యోగి కొప్పు జంగయ్య రూ .50,000, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు సంఘ సేవకులు పాపిశెట్టి రాము రూ. 5 వేలు విరాళాలు అందజేసినట్లు వారు తెలిపారు గుడి నిర్మాణంలో గ్రామస్తులు ముందుకొచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో పుల్లయ్య,సిరసనగాండ్ల పెద్ద యాదయ్య,చిన్న యాదయ్య, కొప్పు చంద్రయ్య, యాదయ్య లైన్మెన్, కొప్పు నరసింహ, తాన్నయ్య,దుర్గాపురం పర్వతాలు, ఆయిల్ లక్ష్మయ్య లు పాల్గొన్నారు.

## ఎంపిడిఓకు పంచాయతి ట్రాక్టర్ల తాళాలు అప్పగించిన కార్యదర్శులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 11): ప్రభుత్వం ద్వారా గత 18 నెలలుగా గ్రామపంచాయతి ట్రాక్టర్ల నిర్వాహణకు సంబంధించిన బిల్లులు విడుదల కాకపోవడంతో ట్రాక్టర్ల నిర్వాహణ కష్టతరంగా మారిందని, ప్రభుత్వం నిధులు విడుదల చేసేవరకు గ్రామపంచాయతిలలో ట్రాక్టర్లను వినియోగించలేమని బుధవారం కడ్తాల్ మండలంలోని పంచాయతి కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు బాణావత్ తిరుపతి ఆధ్వర్యంలో వివిధ జి.పిల కార్యదర్శులు ఎంపిడిఓ సుజాతనాయక్, ఎంపిఓ లాలయ్యలకు మెమోరాండంతో పాటు ట్రాక్టర్ల తాళం చెవిలకు అప్పగించారు. ఈ మేరకు పంచాయతి కార్యదర్శుల రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మండల పంచాయతి కార్యదర్శులు ఎంపిడిఓ, ఎంపిలకు ట్రాక్టర్ల తాళం చెవిలను అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.పిలకు ప్రభుత్వం ద్వారా నిధులు విడుదల అయ్యేవరకు గ్రామపంచాయతిలలో ఎలాంటి ఆర్థికపరమైన పనులు చేపట్టలేమని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శుల సంఘం అధ్యక్షులు బాణావత్ తిరుపతి, నాయకులు వెంకట్‌రెడ్డి, శంకర్, తిరుమలేష్, జంగయ్య, చోటె, సయ్యద్‌పాష తదితరులు ఉన్నారు.

## కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారికే పదవులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 11): కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొత్తవారి చేరికలున్నా పాత వారికి, కష్టకాలంలో జెండా మోసిన వారికే తొలి ప్రాధాన్యం ఇస్తామని స్పోర్ట్స్ అథారిటి ఛైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. బుధవారం కెఎల్‌ఆర్ ఆధ్వర్యంలో తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన బ్లాక్ కాంగ్రెస్ మీటింగ్ లో విస్తృతంగా చర్చించారు. మహేశ్వరం, కందుకూరు మండలాల తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలను కలుపుతూ జరిగిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల, మున్సిపల్ అధ్యక్షులపై స్థానిక నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల మధ్య ఉండే వారికి గుర్తింపు, పదవులు ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సహా అధిష్టానం భావిస్తోందని అన్నారు. ఢిల్లీ, గాంధీభవన్ లో కూర్చొని పదవులు ఇవ్వకుండా.. అగ్రనేత రాహుల్ గాంధీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సీనియర్ నాయకులను అబ్జర్వర్స్ నియమించారని తెలిపారు.

అనంతరం పార్టీ పదవులు ఆశించే వారితో మండలాల వారీగా ప్రత్యేకంగా సమావేశమయ్యారు కాంగ్రెస్ నేతలు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామకం అయిన ఏనుగు జంగారెడ్డిని సన్మానించారు.

ఈకార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి ధారసింగ్ నాయక్, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, తీగల అనితారెడ్డి, చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి, అమరేందర్‌రెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయక్, వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య,మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, నాయకులు,మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్

## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి...** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అన్ని మున్సిపాలిటీలను యుద్ధ ప్రాతిపతగిన అభివృద్ధి పనులను చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని. సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి జె యం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, డి ఈ యాదయ్య, మాజీ కార్పొరేటర్లు పద్మావతి పాపయ్య యాదవ్, బుర్ర సాగర్ గౌడ్, షాపురం శ్రీనాథ్ రెడ్డి, నాయకులు గోకరి సురేష్ గౌడ్, దప్పు నవీన్ కుమార్, అంకం శ్రీనివాస్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బుర్ర సుమన్ గౌడ్, హరీష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ రూ. 15వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 11): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గురిగల్ల శేఖర్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి బుధవారం శేఖర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శి 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా అధైర్యపడవద్దని, అండగా తామున్నామని మృతుడి కుటుంబీకులకు భరోసానిచ్చారు. మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి వెంట శేఖర్‌కు నివాళులర్పించినవారిలో ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు, నాయకులు జంగమ్మరాంచంద్రయ్య, నాగిళ్ళ మల్లయ్య,జంగయ్య, సిద్దిగారి వెంకటేష్, సిద్దిగారి దాసు, సురేష్, కరుణాకర్,రాజు తదితరులు ఉన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు ఉపయోగించుకోవాలి : బిలకంటి శేఖర్ రెడ్డి



యాచారం,మేజర్ న్యూస్ (జూన్ 11): గత ప్రభుత్వంలో ధరణి ఆన్లైన్ ద్వారా నెలకొన్న భూ సమస్యలు ఏవి అయినా భూభారతి పోర్టల్ ద్వారా పరిష్కరించేందుకే భూభారతి పోర్టల్ ను ప్రభుత్వం రూపొందించిందని, రెవెన్యూ సదస్సులు నిర్వహించి సంబంధిత భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు ఏవి ఉన్న అప్లికేషన్ చేసుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. కార్యక్రమంలో భాగంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...నంది వనపర్తి లోని ప్రధానమైన భూ సమస్యలు దేవాలయ భూములు అని, పట్టాదారులుగా ఉండి, పాసుపుస్తకం లేని భూములు, పెండింగ్ మ్యుటేషన్లు, నంది వనపర్తి,మల్కిజ్ గూడ గ్రామాల్లో ఒకే మాదిరి సర్వే నెంబర్లు ఉండడం పెద్ద సమస్యగా మారిందని పేర్కొన్నారు. ఇవే కాకుండా ఎన్నో భూ సమస్యలు భూమి స్వభావం, పేరు మార్పిడి, పట్టాకాలం, కాస్తు కాలం, భూ స్వభావ మార్పిడి, భూమి దిద్దుబాటు, భూ నిషేధిత జాబితా, భూ స్థలం కేటాయించు ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయని, అన్ని సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. సదస్సును ప్రజలు వినియోగించుకొని, అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మూడేడ్ల వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నెర్ర భాష, కాంగ్రెస్ నాయకులు జోగిరెడ్డి, కే మల్లారెడ్డి, ఎన్ శ్రీశైలం, పి సుధాకర్ , ఎండి షాహెద్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ వెంకట స్వామిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాల సంక్షేమ సంఘం నాయకులు

-మాలలు రాజకీయంగా ఎదగాలి -మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు



షాబాద్ మేజర్ న్యూస్ ( జూన్ 11 ) :మాల సామజిక వర్గానికి చెందిన చెన్నూర్ ఎం ఎల్ ఎ గడ్డం వివేక్ వెంకట స్వామి కి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో అవకాశం వచ్చిన సందర్బంగా మాల సంక్షేమ సంఘం నాయకులు నగరంలోని వివేక్ వెంకట స్వామి నివాసంలో అయనను కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు మాట్లాడుతూ%ొ%మాలలు రాజకీయంగా ఎదగాలని అలాగే సమాజంలో అన్ని రంగాలలో ముందుకు రావాలని అన్నారు. తమ సామజిక వర్గానికి సంబందించిన నాయకులు వివేక్ వెంకట స్వామి మంత్రి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతన మంత్రని కలిసిన మాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బేగరి రాజు, ప్రధాన కార్యదర్శి చొక్కంపేట చంద్రశేఖర్, జిల్లా నాయకులు షాగంటి మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 11) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సింగంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతులతో ముఖాముఖి చర్చించి రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూ వారితో నేరుగా మాట్లాడారు. భూ సమస్యల గురించి రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు ఇస్తే వాటిని పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు అదేవిధంగా రెవెన్యూ సదస్సులపై రైతులకు అవగాహన కల్పించారు. రెవెన్యూ సదస్సులో 26 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ సిహెచ్ లలిత తెలిపారు ఈ సదస్సులో. మాజీ సర్పంచ్ ప్రేమలత, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పోషాలు గ్రామస్తులు కృష్ణయ్య ,శివ రెవెన్యూ సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్క్ లిఫ్ట్ వాహనం ఢీకొని యువకుడు మృతి -టెక్నో టెక్స్ ప్రైవేటు కంపెనీలో ఘటన



షాబాద్ మేజర్ న్యూస్ ( జూన్ 11 ) :షాబాద్ మండలంలోని చందనవెల్లి గ్రామంలోని కంపెనీ లో విషాద ఘటన చోటు చేసుకుంది. షాబాద్ సీఐ కాంత రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం టెక్నో టెక్స్ ప్రైవేట్ కంపెనీలో సార్టింగ్ ఆపరేటర్గా పనిచేస్తున్న ప్రమోద్ కుమార్ వయసు 35 కార్మికుడు పని చేస్తున్న సమయంలో ఫోర్క్రాఫ్ట్ వాహనం ఢీకొని మృతి చెందాడు. ఈ ఘటన 11 వ తేదీ ఉదయం 4:40 గంటల సమయంలో చోటు చేసుకుంది వాష్ రూమ్ కి వెళ్లిన సమయంలో ఫోర్క్ల వాహనం ఇంజిన్ నం: ఎ 29511 308 ప్రమోద్ కుమార్ పై నుండి వెళ్లడంతో కుడికాలికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే సహోద్యోగులు కలిసి గండిపేట్ సన్రైజ్ హాస్పిటల్ కు తరలించారు. అయితే చికిత్స పొందుతుండగా ఉదయం 8:00 గంటలకు ప్రమోద్ కుమార్ మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ప్రమాద సమయంలో వాహనాన్ని కమలేష్ అనే ఉద్యోగి నడుపుతున్నట్టు తెలిసింది. బాధితుడి కుటుంబ సభ్యులు, సహోద్యోగులు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపిన కమలేష్ పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భారతదేశము నా మాతృభూమి




8వ తరగతిలోని సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకం

మొదటిపేజీ తరువాయి...

ఆయన తెలుగు, సంస్కృతం, హిందీ, అరబిక్ భాషల్లో నిష్ణాతుడు. ఆయన తన 18వ ఏటనే కాలభైరవుడు పేరున చిన్న నవల రాశారు. 1945లోనే ఉషస్సు కథల సంపుటిని రచించి తొలితరం కథా రచయితగా నిలిచారు. 1945–46లో నల్లగొండలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభ విజయవంతానికి కీలక పాత్ర పోషించారు. కాగా 1962 విశాఖపట్నంలో ఖజానా అధికారిగా పనిచేస్తూ భారత్–చైనా యుద్ధం తర్వాత చైనా తమ దేశ ప్రజల్లో ప్రాథమిక దశ నుంచే దేశభక్తి నూరిపోయాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా దేశభక్తి గేయాలను రాయించి, పాఠశాల దశ నుండి విద్యార్థులతో చదివించడం మొదలుపెట్టింది. అప్పటికే విదేశీ భాషల్లో ప్రావీణ్యం పొందిన పైడిమర్రి ఈ విషయాన్ని గుర్తించి మన దేశ విద్యార్థుల్లోనూ దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ ప్రతిజ్ఞ రాశారు. విశాఖ సాహితీ మిత్రుడు తెన్నేటి విశ్వనాథంతో చర్చించి అతని సాయంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దాని విలువను, అవసరాన్ని వివరించి ఓ ప్రతిని అందజేశారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయ నిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహామండలి సమావేశంలో ఈ రచనను జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. కాలక్రమంలో దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించి 1965 జనవరి 26న ఆమోదించడంతో పాఠ్య పుస్తకాలలో ప్రచురించారు. ఇక నాటి నుండి దేశమంతటా ప్రతిజ్ఞ చదువుతున్నారు. పైడిమర్రి ఎక్కడ పనిచేసినా తన సాహితీ చలోక్తులతో అందర్నీ నవ్వుల్లో ముంచెత్తేవారని అలాగే సమకాలీన రాజకీయాలపై మంచి అవగాహన ఉండేదని చాలా మంది భావిస్తూ ఉంటారు. ఆయన రచనలు, సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. అర్ధ శతాబ్ది కాలం నుంచి జాతీయ ప్రతిజ్ఞ పఠిస్తున్నా దాని రచయిత ఎవరో చాలా మందికి తెలియకపోవడంతో పైడిమర్రికు సరైన గౌరవం దక్కలేదు.

ఈ నేపథ్యంలో తిరువూరుకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రముఖ రచయిత మందడపు రాంప్రదీప్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తెలుగు చరిత్రకారుల విభాగంలో ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి పేరు నమోదయ్యేలా చేశారు. జాతీయ సమైక్యత, సమగ్రతను, దేశ వారసత్వ సంపదను కాపాడుకుని, ప్రతి ఒక్కరినీ గౌరవించి,




సహోదరులుగా మెలగాలని రచన ద్వారా ప్రబోధించిన పైడిమర్రిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని పాఠశాలల్లో ప్రతి ఒక్కరు జాతీయగీతం జనగణమనను తెలుగులో ప్రతిజ్ఞ చేయాలని పలువురు విద్యావేత్తలు, తెలుగు భాషా పండితులు కోరుతున్నారు.

**ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లో ఆంగ్లంలో జనగణమన :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025– 26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడానికి ప్రచురించిన పాఠ్యపుస్తకాలలో ఒక్కతెలుగు పాఠ్య పుస్తకంలో తప్ప మిగతా అన్ని పాఠ్యపుస్తకాలలో మన జాతీయగీతమైన జనగణమన, పాఠశాల క్లాసులు ప్రారంభం కాకముందే విద్యార్థిని విద్యార్థులు చేయాల్సిన ప్రతిజ్ఞ ఆంగ్లంలోనే ప్రచురితమవడం విశేషం.

## దొంగతనానికి వెళ్లి హత్య చేశారు...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 11).** పరిగి మండలం రాపోలు గ్రామంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీని పరిగి పోలీసులు చేధించారు. కేసుకు సంబంధించి వివరాలను పరిగి డీఎస్పీ శ్రీనివాస్ బుధవారం సాయంత్రం పరిగి సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వెల్లడించారు. రాపోలు గ్రామానికి చెందిన గండు నరసమ్మ (60), ఆమె కొడుకు గండు రాజేందర్ (42) సోమవారం రాత్రి నిద్రిస్తుండగా అదే గ్రామానికి చెందిన పొట్టి రాంచరణ్ (20) గండు రాజేందర్ ఇంట్లో అప్పుడప్పుడు దొంగతనాలకు పాల్పడేవాడు. అట్టి దొంగతనాలకు పాల్పడిన డబ్బుతో జల్సాలు చేసేవాడని తెలిపారు. సోమవారం రాత్రి కూడా రాజేందర్ ఇంటికి దొంగతనానికి వెళ్లగా రాజేందర్ మేల్కొని ఉండటంతో రాంచరణ్ ను చూసి కేకలు వేయగా రాంచరణ్ పారిపోయి వెళ్ళి స్నేహితులు చంద్ర శేఖర్ (19) మరొక యువకుడికి వివరించాడు. దిగతనానికి వచ్చిన విషయం గ్రామంలో చెప్తే తన పరువు పోతుందని ఆలోచించి అదే అదునుగా అప్పుడప్పుడు రాజేందర్ తిట్టేవాడని మనసులో పెట్టుకుని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని రాంచరణ్ ఇంట్లో నుండి కత్తి తీసుకుని అర్ధరాత్రి ఇంటి వెనుక నుండి వెళ్ళి రాజేందర్ నిద్రలో ఉండగా కత్తితో, ఇనుప రాడ్డు తో, రాయితో దాడి చేశాడు. దాడిలో రాజేందర్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రాజేందర్ కేకలు వేయడంతో వంట గదిలో నిద్రిస్తున్న రాజేందర్ తల్లి నరసమ్మ అడ్డుపడగా ఆమెను కూడా కత్తితో పొడిచి దాడి చేశాడు. దీంతో నరసమ్మ అక్కడిక్కడే మృతిచెందింది. అదే సమయంలో తీవ్ర గాయాలతో రాజేందర్ ఇంట్లో నుండి బయటికి వచ్చి చుట్టుపక్కల వాళ్ళను కేకలు వేస్తూ నిద్ర లేపాడు. నిందితుడు భయపడి పారిపోయి హత్యకు ఉపయోగించిన కత్తి, ఇనుప రాడ్డు, రాయిని బావిలో పడేశాడు. ఇదంతా స్నేహితులకు చెప్పగా సాక్ష్యాలను తారుమారు చేయడానికి సహకరించారని దర్యాప్తులో తేలిందన్నారు. కేసులో ఇద్దరిని రామ్ చరణ్, చంద్రశేఖర్ ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం రాజేందర్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఎస్సై సంతోష్ కుమార్, ట్రైనీ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయాలు ఉన్నా సదుపాయాలు శూన్యం

- వికారాబాద్ మార్కెట్ కమిటీలో రైతుల అవస్థలు..?
- ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న మార్కెట్ కమిటీ అధికారులు
- రైతులకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో విఫలం...
- వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులపై ఎన్నో ఆరోపణలు..



చెత్త కుప్పను తలపిస్తున్న
వికారాబాద్ మార్కెట్ యార్డు..

**వికారాబాద్, మేజర్న్యూస్ (జూన్ 11):** వికారాబాద్ మార్కెట్‌కు ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతులు నిత్యం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యం విక్రయానికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో మార్కెట్ కమిటి అధికారులపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు మార్కెట్ కమిటీకి లైసెన్సుల రూపంలో, ఆస్తుల అద్దె రూపంలో ఇలా వివిధ రకాలుగా భారీ ఆదాయం సమకూరుతున్నప్పటికీ ఆ ఆదాయాన్ని రైతుల సంక్షేమానికి వినియోగించ డంలో వికారాబాద్ మార్కెట్ కమిటి అధికారుల పని తీరు తీవ్ర నిర్లక్ష్యం కన్పిస్తోంది. రైతులకు అవసరమైన నీటి సదుపాయం, విశ్రాంతి గదులు, సరైన శౌచన కేంద్రాలు లేకపోవడం వల్ల వారు వేళ్లబోకుండా గడిపే పరిస్థితి ఎదురవుతోంది. అనేకమంది రైతులు వారు తెచ్చిన ధాన్యాన్ని ఉంచేందుకు స్థలం కల్పించకపోవడంతో రోడ్ల పక్కన లేదా ఎండలో నిలబెట్టే దుస్థితిలో ఏర్పడుతుంది. మార్కెట్ కమిటీ యాక్ట్ ప్రకారం.. ప్రతి మార్కెట్ కమిటీ రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం అధికారుల బాద్యత ఉంటుంది. అదేవిధంగా ధరల పట్ల రైతులకు బరోసా కల్పించడంతో పాటు రైతుల పక్షాన అధికారులు పని చేయాల్సి ఉంటుంది. కాని వికారాబాద్ మార్కెట్ కమిటి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

అంతేకాకుండా ధాన్యం కొలత కేంద్రాలలో ధరల సమాచారం బోర్డులు, ట్రాన్స్పోర్టు సౌకర్యాలు, నీటి మరియు సరైన శౌచాలయ సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. కానీ వీటిలో చాలా వరకు వికారాబాద్ మార్కెట్ కమిటీలో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రైతుల అభిప్రాయాన్ని అనుసరిస్తే, వారు ప్రతిసారీ మార్కెట్‌కి వచ్చినపుడు అవినీతి, అపారదర్శకత, అసౌకర్యాలతో ఎదురవుతున్నారని పేర్కొంటున్నారు. “మా ధాన్యం మేమే నమ్ముకుని తెచ్చుకుంటే, విక్రయించేందుకూ, నిల్వ పెట్టేందుకూ కనీస వసతులు లేవు. మార్కెట్ కమిటీ సభ్యులు రైతులను పట్టించుకోవడం లేదు,” అని కొందరు రైతులు వాపోయారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించి మార్కెట్ అధికారుల పనితీరును పునఃపరిశీలించి, రైతులకు మౌలిక సదుపాయాల కల్పనపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## సామాన్య పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో నాణ్యమైన విద్య

- స్కంద ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ వి.అశోక్ రెడ్డి



సరస్వతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలలో చైర్మన్ అశోక్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 11) :** పేద మధ్య తరగతి ప్రజలకు అన్ని హంగులతో నాణ్యమైన విద్యను అందించే విధంగా స్కంద ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని చైర్మన్ వెదిరే అశోక్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కాచవాని సింగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కంద ఇంటర్నేషనల్ పాఠశాలను బుధవారం ఆయన ప్రారంభించి సరస్వతి ప్రతిమ వద్ద డైరెక్టర్లు జి.చంద్రశేఖర్, లోకేష్ రెడ్డిలతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సామాన్య పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని హంగులతో కార్పోరేట్ విద్యను అందించడం జరుగుతుందని, కాచవాని సింగారం పరిసర ప్రాంతాల ప్రజలకు ఇది మంచి అవకాశామని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృంధం, విశాలమైన తరగతి గదులు, విశాలమైన క్రీడామైదానం, విద్యార్థులలో ఆలోచన శక్తి, సామాజిక విలువలు పెంపొందించే విధంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల పూర్తిస్థాయి కార్యవర్గం ఏర్పాటు

★అధ్యక్షుడు, నలుగురు ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులు కోశాధికారితో పాటు కార్యవర్గసభ్యులుగా 34మందితో కమిటీ


బిజెపి మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పెద్దయ్యాయాదవ్, కడారి జంగయ్యాయాదవ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 11): భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల కమిటి పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటుచేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులుగా రెండో పర్యాయం ఎంపికైన నల్లగాసుల పెద్దయ్యాయాదవ్ తెలిపారు. ఈమేరకు బుధవారం జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి సమక్షంలో నలుగురు ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులు కోశాధికారితో పాటు కార్యవర్గసభ్యులుగా 34మందితో బిజెపి మండల పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఉపాధ్యక్షులుగా కడారి జంగయ్యాయాదవ్, ఎర్కలి కాటంగౌడ్, ఎస్. జంగయ్య, ఈర్లపల్లి మధు, ప్రధాన కార్యదర్శులుగా శ్రీను, హరీష్‌రెడ్డి, కార్యదర్శులుగా గజ్జె నిరంజన్, మాదాసు వెంకటయ్యగౌడ్, విష్ణుయాదవ్, డి. శ్రీనివాస్, కోశాధికారిగా ఉడుతల రమేష్, కార్యవర్గసభ్యులుగా కాస పర్వతాలు, రామకృష్ణ, పున్న సతీష్,తానయ్యాయాదవ్, కల్పన, డి.యశోద,ఎన్.అలివేలు, విష్ణు, నర్మదరెడ్డి, అజయ్‌రెడ్డి, ఎ. వెంకటేష్, ఆకుల శ్రీను, పద్మరవినాయక్, మౌనిక, జవాజీ శంకర్, మంజుల, మమత, బండారు మమత, దాసర్ల శ్రీను, ఈరమల్ల శ్రీనివాస్‌గౌడ్, పుల్లయ్య యాదవ్, అల్వాల్‌రెడ్డి, నేనావత్ శ్యామ్, ఆర్.అనిల్‌యాదవ్, రమేష్, తిరుపతిరెడ్డి, బద్రు నాయక్, బెల్లంకొండ కృష్ణ,వి. శ్రీనివాస్‌రెడ్డి, పరిపూర్ణాచారి, వి. వెంకటేష్, టి. మల్లేష్, దయాకర్, కె. బిక్కయ్యలతో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎంపిక చేసుకోవడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు నల్లగాసు పెద్దయ్యాయాదవ్ వివరించారు.


మండల కార్యవర్గ ధృవీకరణ పత్రాన్ని జిల్లా కార్యదర్శికి అందజేస్తున్న పెద్దయ్యాయాదవ్

## నరేంద్ర మోడీ 11 ఏండ్లు అవినీతి రహిత పాలన చేసి చూపించాడు : మొండె నాగేష్



గండిపేట్,మేజర్ న్యూస్ ( జూన్ 11)నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రాంతంలో బుధవారం భారతీయ జనత పార్టీ అధికారం లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మెండే నాగేష్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొండె నాగేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత ఇలాంటి అవినీతి కి తావు లేకుండా సుపరిపాలన చేసి చూపించాలని వెల్లడించారు. ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకొని ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా ఓ బి సిమోర్చా అధ్యక్షులు లక్ష్మినారాయణ, మాజీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు జి శివరాజ్ , మాజీ అధ్యక్షులు బిక్షపతి , సాయి కిరణ్, కృష్ణ గౌడ్, చెన్నయ్య, అనిల్ కుమార్, అరవింద్, సురేందర్ , జైపాల్ రెడ్డి, జైదీప్, గణేష్ నార్సింగి మున్సిపాలిటీ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

▶▶ కమిషన్ పేరుతో ఆరుగ్యారెంటీలను అటకెక్కించి ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరంపై అబండాలు

▶▶ మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ ఎల్.ఎన్‌రెడ్డి, నాయకులతో కలిసి బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ మండిపాటు




కడ్తాల్, మేజర్‌న్యూస్(జూన్ 11): ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై అబద్ధపు ప్రచారాలతో అబండాలు మోపుతున్నట్లు బిఆర్‌ఎస్ కడ్తాల్ మండలాధ్యక్షులు కంబాల పరమేష్ ఆరోపించారు. తెలంగాణ కల్పతరువు లాంటి కాళేశ్వరాన్ని నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై లేనిపోని అబంధాలు మోపి కాంగ్రెస్ సర్కార్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని, వెంటనే కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కంబాల పరమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంగా ప్రజల దృష్టి మళ్లించడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులతో కొత్త నాటకానికి తెరలేపిందని మండిపడ్డారు. ఇచ్చిన హామిలు అమలుచేయలేని కాంగ్రెస్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేదని, లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించడానికి, తరతరాలకు భవిష్యత్తులో ఉపయోగ పడేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. కాళేశ్వరం గురించి పూర్తి వివరాలు తెలుకుకోవడానికి కాంగ్రెస్‌కు జీవితకాలం పడుతుందని పరమేష్ విమర్శించారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజిలు,11 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్ లు, 203 కిమి సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసిల స్టోరేజ్ కెపాసిటీ, 580 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టిఎంసీల నీటి వినియోగం, ఇది కాళేశ్వరం ప్రాజెక్టు అని ఆయన వివరించారు. ఒక బ్యారేజ్ మేడిగడ్డ దాంట్లో 85 పియర్స్‌లో రెండు మాత్రమే కుంగినవని, దీనికి మొత్తం కాళేశ్వరం కూలిందని విషప్రచారం చేయడం, నోటీసులు ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని దుయ్యబట్టారు. ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలపై దృష్టి పెడితే బాగుంటుందని, నోటీసులు, కమీషన్లపైన పెట్టిన దృష్టి ప్రజా సంక్షేమంపై పెట్టాలని కంబాల పరమేష్ హితవుపలికారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, చల్లంపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య, బిఆర్‌ఎస్ నాయకులు జోగు వీరయ్య, దాసు, శ్రీకాంత్, సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.కె భవన్ కు తరలిన జల్‌పల్లి బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 11):భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విచారణ కమిషన్ ముందు హాజరైన సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రా రెడ్డి పిలుపుమేరకు జల్ పల్లి మున్సిపాలిటీ నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసిఆర్ కి సంఘీభావం తెలియజేయడానికి బిఆర్ కె భవన్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 40 లక్షల ఎకరాల భూమి సస్యశ్యామలమై, తెలంగాణ సుభిక్షంగా మారింది. ఇది కేసీఆర్ చిత్తశుద్ధి, దీర్ఘదృష్టి, ప్రజలపట్ల ప్రేమ ఫలితం. ఈ ప్రాజెక్టును, కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రేరేపిత విచారణలకు పూనుకుంటుందన్నారు. ఈ కుట్రను తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నటికీ సహించరని, కేసీఆర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఆయన తెలంగాణ గుండె చప్పుడు అని అన్నారు. ఆయన తెలంగాణ రైతుల స్వప్నం,ఎటువంటి కాంగ్రెస్ కమిషన్, విచారణలు కేసీఆర్ ప్రతిష్టను,గౌరవాన్ని ఏమాత్రం తగ్గించలేవన్నారు. మా సంఘటన బలంతో ఈ రాజకీయ కుట్రలను ఎదుర్కొంటామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోది సేవలు ప్రతి ఒక్కరికి తెలియాలి ..

మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 11)ః ప్రధాని మోది సేవలు ప్రతి ఒక్కరికి తెలియాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోది 11 సంవత్సరాల పాలనతో జరిగిన పలు అభివృద్ధి పనులను గూర్చి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్, సిర్జకల్ స్ట్రైక్, ఆర్టికల్ 370, త్రిబుల్ తలాక్ రద్దు, రామ జన్మభూమి నిర్మాణం, నోట్ల రద్దు ఇలాంటి సాహోసపేతమైన నిర్ణయాలు తీసుకొవడం గురించి ప్రజలకు తెలయజేయాలని అన్నారు. అలాగే జూన్ 21న యోగా డే సందర్భంగా ప్రతి ఒక్కరు యోగాలో పాల్గొనాలని అన్నారు. జూన్ 25న 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ఎమర్జెన్సి పాలన ప్రజల్లోకి తీసుకెళ్లాలని కొరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్‌లో మాజీ వైస్



చైర్మన్ నరేందర్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, కో అప్షన్ నెంబర్ జె.సిద్దప్ప, జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మాజీ కో అప్షన్ మెంబర్ జోన్నాడ లక్ష్మీ, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ సిహెచ్ ఇందిరా, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనితాదేవి అప్పల, మాజీ ఎంపిటీసి ఎం. రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జి.వినోద్, యాదయ్య, రాజేశ్, పాకనాటి సత్యనారాయణ, బి. శివకుమార్, వెంకటచారి, రంగబాబు, శ్రీ వెంకటేశ్వరరావు, మధు ఓర్స్, ఎం.గణేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి యాదవ సంఘం సభ్యుల సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 11): నాదర్గుల్ శ్రీ లింగస్వామి గుట్ట ఆలయ కమిటీ యాదవ సంఘం సభ్యులు మాజీ ఎమ్మెల్యే మహేశ్వర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సత్కరించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ సమీప కుర్మలగూడలో శ్రీ లింగ స్వామి గుట్ట ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని శాలవాతో ఘనంగా సన్మానించారు. బుధవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసిన యాదవ సంఘం నాయకులు ఆయనకు మెమెంటును అందజేశారు. లింగమయ్య గుట్టపై వెలిసిన శ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవానికి ఆయన సహకారంతో పాటు అధికార యంత్రాంగం సహకరించేలా కె ఎల్ ఆర్ మాట్లాడి యాదవ సంఘం నిర్వహించిన బోనాలు కళ్యాణ మహోత్సవానికి పూర్తి సహకారం అందించారని నాదర్గుల్ యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



నేటి నుండి తాండూరు సెగ్మెంట్‌లో ఇందిరమ్మ ఇళ్ల

# మంజూరు పత్రాలు పంపిణీ

▸ ఎమ్మెల్యే చేతుల మీదిగా పంపిణీ ▸ నాలుగు చోట్ల సమావేశాలు

**తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 11)**
తాండూరు నియోజకవర్గంలో నేడు గురువారం నుండి ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందించనున్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదిగా ఈ మంజూరు పత్రాలు ఇవ్వడానికి అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు. ఒక్కొక్క మండలంకు సంబంధించి ఒక్క చోట సమావేశం ఏర్పాటు చేసి ఈ మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. ముందుగా మొదటి రోజు నేడు మండల కేంద్రమైన పెద్దేముల్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంటకు తాండూరు మండలంకు సంబంధించి తాండూరు పట్టణ సమీపంలోని వీర శైవ కల్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. రేపు శుక్రవారం నాడు బషీరాబాద్ మండలంకు సంబంధించి కోర్విచెడ్‌లో గల గుర్రాల అనంతమ్మ పంక్షన్ హాలో, మధ్యాహ్నం ఒంటి గంటకు యాలల మండలంకు సంబంధించి ఆ మండల కేంద్రంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు.

ఇందుకు సంబంధించి అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు ప్రతి లబ్ధిదారుడు హాజరై మంజూరు పత్రాలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో

# ప్రవేశాలకు ధరఖాస్తులు స్వీకరణ

◆ అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి
◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జూన్ 11)**: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వికారాబాద్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాల ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వికారాబాద్ కు సంబంధించిన డిగ్రీ మహిళా కళాశాల మొయినాబాద్ మండలం, తోలు కట్ట సమీపంలో నిర్వహించడం జరుగుతుందన్నా రు. డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీఎస్, ఎంఎస్సిఎస్, బిజెడ్సి, ఎంజెడ్సి), బీకాం (బిఎ, సిఎ), బిఎ (హెచ్ఈపి) కోర్సులలో ప్రవేశాలు అందుబాటు లో


వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

ఉన్నాయని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమో (అటేస్టెడ్ గెజిటెడ్ అదికారి), కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటుగా జనవరి- 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ 1,50,000 రూపాయలు, పట్టణ ప్రాంతానికి చెందిన వారు 2 రెండు లక్షల రూపాయలు) ను దరఖాస్తుకు జత చేసి నేరుగా జూన్ 23 లోపు కళాశాలలో అందజే యాలని కలెక్టర్ తెలిపారు. గోడప్రతి ఆవిష్కరణలో అదనపు కలెక్టర్ సుధీర్, డి సి ఓ సాయి లత, కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ విజయ కోట, అశోక్, డిఇఓ రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై ఆకస్మిక తనిఖీలు

▸ శామిర్‌పేట కేంద్రాన్ని పరిశీలించిన పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సుగుణ బాయి

**శామిర్‌పేట్,మేజర్ న్యూస్ (జూన్ 11):**
జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరుపై పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె శామిర్‌పేట్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్ర రికార్డులు, కొనుగోలు ప్రగతిని సమీక్షించారు.
తదుపరి చర్యలలో భాగంగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, వడ్లు దింపే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఇన్చార్జ్ అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని ఇచ్చిన



వెంటనే, వారి వివరాలు ట్యాబ్ ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. అంతేకాదు, హనుమాన్ రైస్ మిల్లును కూడా ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా మేనేజర్, మిల్లులో ధాన్యం దిగుమతి రికార్డులను పరిశీలించి మిల్లర్‌కు తగు సూచనలు చేశారు. ధాన్యం వచ్చిన వెంటనే మిల్లులో దిగుమతి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్మిన 48 గంటల వ్యవధిలోపు, డబ్బు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలలో జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

## సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 11): వికారాబాద్ జిల్లాలో యుడిఐడి/ సదరము క్యాంపులకు సకాలంలో హాజరు కావలసినదిగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన తెలిపారు. ప్రభుత్వ జనరల్ హస్పిటల్ వికారాబాద్ నందుఅంగవైకల్య మునకు సంబంధించి జూన్ 13, 19,24, 25 తేదీల్లో, బుద్ధి మాంద్యం గలవారు జూన్ 17, 18 న, చెవుడు, మూగ వారు జూన్ 26న, అంధులలకు సంబంధించి జూన్ 27న క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం స్లాట్ బుక్ చేసుకున్న వారు మెసేజ్/ఫోన్‌ద్వారా పిలువ బడిన వారు మాత్రమే క్యాంపులకు హాజరు కావాలని కలెక్టర్ ఒ ప్రకటనలో తెలిపారు.

## ప్రధాన మంత్రి బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా సంక్షేమ అధికారి జయసుధ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ (జూన్ 11)**:
ప్రధాన మంత్రి బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి జయసుధ తెలిపారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన బాలలు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు- 2025 సంవత్సరమునకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. క్రీడలు, నూతన ఆవిష్కరణలు, సామాజిక సేవ, కళలు, సంస్కృతి, పర్యావరణం, సైన్స్ మరియు టెక్నాలజీ అంశాల్లో ప్రతిభ కనబర్చిన 18 సంవత్సరాల లోపు బాలలు అవార్డుకు అర్హులని ఆమె తెలిపారు. జూలై 31 లోపు https://awards.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు పంపాలని ఆమె సూచించారు.

## అకౌంటెంట్, ఏఎన్‌ఎం పోస్టులకు దరఖాస్తులు

జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 11)**: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్‌ఎం పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి తెలిపారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం, ఆదర్శ పాఠశాలల్లో (06) అకౌంటెంట్, (03) ఏఎన్‌ఎం ఖాళీలను తాత్కా లిక కాంట్రాక్టు పద్ధతిలో మహిళా అభ్యర్థులు పనిచేయుటకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కేజీబీవీ దోమ, కేజీబీవీ బషీరాబాద్, కేజీబీవీ కొట్పల్లి, కేజీబీవీ పెద్దేముల్, కేజీబీవీ చౌడపూర్ అలాగే కేజీబీవీ బోమ్రాస్ పేట్ నందు అకౌంటెంట్ పోస్టులు, కేజీబీవీ చౌడపూర్, కేజీబీవీ నవాబుపేట అదేవిధంగా ఆదర్శ పాఠశాల ముజాహిద్ పూర్ నందు ఏఎన్‌ఎం ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు. అకౌంటెంట్‌కు గ్రాడ్యుయేషన్ ఇన్ కామర్స్, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ (ఎంఎస్ వర్డ్ - ఎక్సెల్) లేదా బీకాం కంప్యూటర్స్ అర్హత కలిగి ఉండాలని తెలిపారు.

ఏఎన్‌ఎం కు ఇంటర్మీడియట్‌తో పాటు ఏఎన్‌ఎం సర్టిఫికేట్ గవర్నమెంట్ రికగ్నైజ్డ్ ఇన్స్టిట్యూషన్స్ నుండి సర్టిఫికెట్ పొంది ఉండాలని అన్నారు. అకౌంటెంట్ కొరకు కామర్స్ డిగ్రీ చేసిన వారికీ 75 శాతం, పీజీ ఎం.కామ్ చేసిన వారికి 25 శాతం వెయిటేజి ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. ఏఎన్‌ఎం కొరకు ఇంటర్మీడియట్, ఏఎన్‌ఎం ట్రైనింగ్ సర్టిఫికేట్ వున్న వారికి 45 శాతం, ప్రొఫెషనల్ క్వాలిఫికేషన్స్ వున్న వారికి (జిఎన్‌ఎం ట్రైనింగ్ 5 మార్కులు, బీఎస్సి నర్సింగ్ 10 మార్కులు) అదనపు వెయిటేజ్ ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు 25 నుండి 40 సంవత్సరం లోపు వయస్సు కలవారు అర్హులని ఆమె తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 12 నుండి 16 వరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా డిఇఓ రేణుకాదేవి తెలిపారు.

# ఎట్టకేలకు వీరన్నపేట్ నుండి సుక్య తండా వరకు మట్టి రోడ్డు మంజూరు

**- జిల్లా పరిషత్ నిధులతో పనులు ప్రారంభం - ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ చొరవతో రోడ్డు మంజూరు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:12): మండల పరిధిలోని వీరన్న పెట్ నుండి సుఖ్య తండా వరకు మట్టి రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో బుధవారం నాడు రోడ్డు పనులు ప్రారంభం చేశారు. రాజు మాట్లాడుతూ ఈ గ్రామం నుంచి సుక్యా తండా వరకు గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు మంజూరీ చేస్తాం అప్పుడు మంజూరీ చేస్తామని చెప్పడం వరకే పరిమితమై ఇంధని ఆయన హెద్దేవా చేశారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ప్రస్తుత ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన తరువాత కచ్చితంగా రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే శంకర్ కు ఆ తండా వాసులు, గ్రామస్థులు, రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి వేచి చూసిన తండా వాసుల కు నేటితో కళ నెరవేరిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సలీమ్, యాదగిరి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దొద్దికాడి నర్సింహులు, మండల యూత్ అధ్యక్షుడు కుమార్, అజామ్, దోర్తల రాములు, కుమ్మరి యాదయ్య అమృతం దామోదర్, గుర్రం యాదయ్య, సురేష్ రెడ్డి, గడ్డం మల్లేష్, ఉస్మాన్, యాదగిరి, యుసుబు, లక్ష్మయ్య గౌడ్, అలీ, సురేశ్, కావాలి రామ్, గవిండ్ల శేకర్, యుసుబూ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు :చేవెళ్ల ఏసీపీ కిషన్

**–సీసీ కెమెరాల కోసం రూ.16లక్షల చెక్కుల అందించిన మాజీ జడ్పీటీసీ**

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 11) : నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఏసీపీ కిషన్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి(పద్మావతి కన్వెన్షన్) తరపున రూ. 16లక్షల చెక్కును బుధవారం ఏసీపీ కిషన్, సీఐ భూపాల్‌శ్రీధర్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..... సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టడంతో పాటు నేరస్తులకు త్వరగా పట్టుకోవచ్చున్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు ఉపయోగపడుతాయని, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో సహాయపడుతాయన్నారు. అనంతరం మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు, మున్సిపల్ పరిధి ప్రారంభంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను గుర్తించేందుకు ఉపయోగపడుతాయన్నారు. చేవెళ్లలోని అన్ని కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు




చేస్తామన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రవీందర్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ నత్తి కృష్ణారెడ్డి, నాయకులు మల్లారెడ్డి, రవీందర్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యలకు అండగా బిజెపి

**▸▸ సమస్య పరిష్కారానికి దారి చూపిన భారతీయ జనతా పార్టీ నాయకులు ▸▸ శీఘ్రమే స్పందించిన కమిషనర్ సరస్వతి**



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 11): ప్రజలకు కాలనీవాసుల సమస్యలకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని బిఎంసి బిజెపి అధ్యక్షుడు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ ఆర్టిఐ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న సీ ఎన్ రెడ్డి నగర్ కాలనీలో గత మూడు మాసాలుగా చెత్తను మునిసిపల్ సిబ్బంది స్వీకరించడం లేదని తెలిపారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన కార్పొరేషన్ అధికారులు స్పందించకపోవడంతో కాలనీవాసులు బుధవారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డిని కాలనీవాసులు ఆశ్రయించగా అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని బడంగ్ పేట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. శీఘ్రుంగా స్పందించిన కమిషనర్ వెంటనే మున్సిపల్ సిబ్బందిని అక్కడికి పంపించి చెత్తను తొలగించారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ఒక వర్గం పారిశుధ్య కార్మికులపై దారికి పాల్పడుతున్నారని రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో వారు మూడు నెలలుగా చెత్త సేకరించడం లేదని ఇది దారుణమని అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో పారిశుధ్య సమస్యలు కనబడడం లేదా అంటూ రామకృష్ణారెడ్డి అధికారులను సూటిగా ప్రశ్నించారు...? బడంగ్ పేట్ కార్యాలయం ప్రజాభవనం పక్క సైడ్ కూడ చెత్త వెత్తేయడం లేదని పలువురు



అనుకుంటున్నారు. బడంగ్ పేట్ శానిటేషన్ అధికారులు కాలనీలో పారిశుధ్య సమస్యలపై దృష్టి సారించాలని బిజెపి నేతలు కోరారు. ప్రజలు కూడ బాధ్యతాయుతంగా వ్యవహరించి చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని కాలనీ వాసులకు సూచించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినందుకు భారతీయ జనతా పార్టీ నాయకులకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలకు అండగా భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగపతి నాయక్, క్యారగారి అరవింద్, గడ్డం మధు తేజ, కిరణ్ రాజ్, చైతన్య, సీఎన్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బస్‌పాస్ చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 11): పెంచిన బస్ పాస్ ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు సాయి చర ణ్ అన్నారు.బుధవారం మహేశ్వరం డిపో మేనేజర్‌కి ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతిపత్ర అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర లా ఫోరమ్ కన్వీనర్ సాయి చరణ్ మాట్లాడుతూ బస్సు ఛార్జీలు పెంచడం వల్ల పేద మధ్య తరగతి విద్యార్థలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని అని తెలిపారు. విద్యార్థులకు అనుగునంగా బస్సులను నడపలేని ప్రభుత్వం బస్సు ఛార్జీలను మాత్రం పెంచేందుకు సిద్ద పడింది అని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుణవంత్, నాయకులు శ్రీకాంత్,వెంకటరమణ,సయిద్ తదితరులు పాల్గోన్నారు.

## రోడ్ల సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేని సన్మానించిన బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 11) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరి నగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్ల సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి బి జె ఎం సి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ తీసుకువెళ్లగా. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తానని గతంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి బుధవారం అధికారులతో కలిసి హిమగిరి నగర్ కాలనీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అంకం శ్రీనివాస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హిమగిరి నగర్ కాలనీ లో రోడ్ల సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బం దుల గురవుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లే గానే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించినందుకు తమ కాలనీ వాసుల తరఫున ధన్యవాదాలు తెలిపాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజే ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, కమిషనర్ శరత్ చంద్ర , డి ఈ యాదయ్య,స్థానిక నాయకులు హిమగిరి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## త్రిపుర రిసార్ట్స్‌పై ఎస్ఓటి పోలీసుల దాడులు

**–సింగర్ మంగ్లీ పుట్టిన రోజు వేడుకల్లో గంజాయి కలకలం**

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 11) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర రిసార్ట్స్‌లో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎస్ఓటి పోలీసులు స్థానిక చేవెళ్ల పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా అనుమతి లేకుండా పార్టీ ఏర్పాటు చేయడంతో పాటు మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో కుటుంబ సభ్యులు, సన్నిహితులు 22మంది పాల్గొన్నట్లు పోలీసులు చెబుతున్నారు. 10మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా ఒకరు గంజాయి సేవించినట్లు తేలింది. సింగర్ మంగ్లీతో పాటు ఆమె మేనేజర్ దున్నె మేఘరాజ్, అతని స్నేహితుడు దామోదర్‌రెడ్డి(గంజాయి సేవించిన వ్యక్తి), త్రిపుర రిసార్ట్స్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణలపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. ఈ పార్టీలో 6ఖాళీ మద్యం సీసాలతో పాటు 4ఫుల్ బాటిళ్లు లభ్యమయ్యాయి. ఈ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదు. విదేశీ మద్యం బాటిళ్లు తీసుకొచ్చారన్న ప్రచారంలో నిజం లేదని పోలీసులు వెల్లడించారు. గంజాయి సేవించిన వ్యక్తి దామోదర్ కూడా పార్టీలో తీసుకోలేదని, గతంలో గంజాయి తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ పార్టీలో సౌండ్ పొల్యూషన్, ఎక్సైజ్ పర్మిషన్, ఈవెంట్ పర్మిషన్ లేదని పోలీసులు తెలిపారు.

## అధిక ధరలకు ఎరువులు విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు

- ప్రతి ఎరువు, విత్తనాలకు రషీదు ఇవ్వాలి
- ప్రతి దుఖాణంలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఏడీఏ రుద్రమూర్తి



పెద్దేముల్‌లో ఎరువుల దుకాణాల యజమానులతో మాట్లాడుతున్న ఏడీఏ రుద్రమూర్తి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 11)**: రైతులకు అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు విక్రయాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందని తాండూరు డివిజన్ వ్యవసాయ ఏడీఏ రుద్రమూర్తి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేధికల్లో పోలీస్-వ్యవసాయ శాఖ సమక్ష్యంలో ఎరువులు, విత్తనాల దుఖాణాల యజమానులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏడీఏ రుద్రమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయింయిన ధరలకే ఎరువులు, విత్తనాలు విక్రయాలు చేయాలన్నారు. ప్రతి రైతు ఖరీదు దానిపై తప్పకుండా రషీదు ఉండాలన్నారు. రషీదులు ఇవ్వక పోయిన, ఎక్కువ ధరలకు ఎరువులు, విత్తనాలు - విక్రయాలు చేసిన, అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నట్లు పిర్యాదులు వచ్చిన వెంటనే విచారణ చేపట్టి అట్టి ఎరువుల దుఖాణాల యజయానిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రతి ఎరువుల దుఖాణంలో తప్పకుండా స్టాక్ బోర్డు ప్రతి నిత్యం ఏర్పాటు చేయాలన్నారు. స్టాక్ బోర్డుపై దుఖాణంలో ఉన్న ఎరువులు, విత్తనాలు పేర్లతో పాటు వాటి ధరలు స్టాక్ బోర్డు పై ఉండాలన్నారు. అకస్మిక తనికీల సమయంలో ఎరువులు దుఖాణాల యజమానులు నిబంధనలు సక్రమంగా పాటించక పోతే ఉన్నతాధి కారులకు పిర్యాదులు చేయడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా స్టాక్ రిజిస్టర్‌లను కూడ ప్రతి నిత్యం ఎన్ని విక్రయాలు చేశారు... ఇంతక ఎంత స్టాక్ ఉన్న విషయం కూడ స్టాక్ రిజిష్టర్‌లో ఉండాలన్నారు. ఇందుకు ప్రతి నిత్యం మండల ఏఈఓ వినయ్‌ను ఉదయం, సాయంత్రం దుఖాణా లను తనికీలు చేయాలని ఏడీ ఎ ఆదేశాలు జారీ చేశారు. పత్తి ఫ్యాకీట్లు లూజ్ విక్రయాలు చేయరాదని, విక్రయాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం పాటు వారిపై కేసులు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా పెద్దేముల్ మండల కేంద్రంలో అధిక ధరలకు ఎరువులు, పత్తి విత్తనాలు విక్రయాలు చేస్తున్నట్లు తమకు పిర్యాదులు వస్తున్నాయని, ఈ సారి పిర్యాదులు వస్తే తప్పకుండా చర్యలు తప్పవన్నారు. ఖరీదు చేసిన విత్తనాలు, ఎరువులకు తప్పకుండా రషీదులు ఉండాలన్నారు. రషీదులు ఇవ్వడం లేదని తెలసిన, ఎరువులు స్టాక్ పెట్టుకొని తమ ఆసాములకు ఇవ్వాలని చెప్పి అధిక ధరలకు విక్రయాలు చేసిన పోలీస్ కేసులు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారం, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం అధికారులు రైతులకు ఎరువులు అందుబాటుల్లో ఉంచాలన్నారు. గత ఏడాది పెద్దేముల్ మండల కేంద్రంలో ఎరువులు దొరకక రైతులు నానా ఇబ్బందులు పడిన సంఘటనలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు గుర్తు చేశారు. ప్రభుత్వం ద్వార లైసెన్స్ పోందిన దుఖాణంలోనే ఎరువులు, విత్తనాలు ఉండాలని, అనుమతులు లేని ప్రాంతాల ల్లో ఎరువులు, పత్తి విత్తనాలు ఉండరదన్నారు. గ్రామాలల్లో దళారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా పత్తి విత్తనాలు విక్రయాలు చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. మండలంలోని ప్రతి రైతుకు ఎరువులు, విత్తనాలు కోరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడీఓ రుద్రమూర్తి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ పవన్‌ప్రీతన్, ఏఈఓ వినయ్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## రెవెన్యూ సదస్సులకు సమయపాలన లేదా?

- ఆలస్యంగా రావడం ...
- సమయం పూర్తి కాకముందే వెళ్లడం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 11)**: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులు పెద్దేముల్ మండలంలో సమయపాలన లేకుండా పోతున్నాయి. సుమారు ఉదయం 9.30 నిమిషాల నుండి సాయంత్రం 4గంటల వరకు కొనసాగవలసి ఉండగా కొంత మంది అధికారులు ఉదయం 10 గటంలు దాటిన రావడం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. సాయంత్రం 4గంటల లోపు వెళ్లితున్నట్లు తెలస్తుంది. దీంతో ఉదయం పంట పోలాలకు వెళ్ల వలసిన రైతులు అధికారుల రాక కోసం ఎదురు చూడవలసి వస్తుందని రైతుల ద్వార సమాచారం. అంతేగాకుండా పలు గ్రామాలల్లో రైతులు ప్రభుత్వ భూముల విషయమై దరఖాస్తులు పెట్టుకోగ, కోన్ని భూముల పరిస్కారం తరువాత అవుతుందని అంటు కోన్ని ఆర్జీలను కూడ తీసుకోవడం లేదని పలు గ్రామాలల్లో రైతుల ద్వార వినబడుతున్నాయి. దీంతో మండలంలో రెవెన్యూ సదస్సుల పరిస్థితి ఎవరికి వారే యమున తీరే అన్న చందంగా మారుతుందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. రెవెన్యూ సదస్సులు జరిగిన కొన్ని గ్రామాలల్లో నాయ మాత్రంగా ఆర్జీలు రాగ, మరి కొన్ని గ్రామాలల్లో ఒక్క ఆర్జీలు రాలేదని సమాచారం.

బుదవారం పెద్దేముల్ మండలంలోని గోపాల్‌పూర్ - కందనెల్లి గ్రామాలల్లో జరిగిన రెవెన్యూ సదస్సులల్లో మొత్తం ఆర్జీలు 16 వచ్చినట్లు డిప్యూటి తహసీల్ధార్ శ్రీనివాస్‌లు తెలియచేశారు. కందనెల్లిలో 16 ఆర్జీలు , గోపాల్‌పూర్‌లో ఒక్క ఆర్జీ కూడ రాలేదని అధికారులు తెలియచేశారు. కాగ కొన్ని గ్రామాలల్లో ఆర్జీలు రావడం లేదని కొంత మంది అధికారులు సమయం పూర్తి కాక ముందే ఇంటి బాట పడుతున్నారని సమాచారం. కందనెల్లితండాకు చెందిన సర్వే నెంబర్ 272, విస్థిర్ణం -3.00 ఎకరాలు అట్టి భూమిని తాతల కాలం నుండి సాగు చేస్తున్నాము. అట్టి భూమిని ప్రభుత్వం రెవెన్యూ రికార్డులో ఎక్కించి, పట్టా పాస్ బుక్ ఇవ్వాలని రైతు రమావత్ సురేందర్‌నాయక్ రెవెన్యూ సదస్సుల్లో ఆర్జీ పెట్టుకున్నారు. అదే విదంగా పలువురు రైతులు కూడ ప్రభుత్వ భూమి విషయమై ఆర్జీలు పెట్టుకున్నట్లు అధికారులు తెలియచేశారు.

## పీర్జాదిగూడలో ప్రణాళిక బద్ధంగా కొనసాగుతున్న 100రోజుల ప్రణాళిక

- పర్వతాపూర్ చెరువులలో గుర్రపు డెక్కా తొలగింపు
- కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు



**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 11:** "ఒక మార్పు అభివృద్ధికి మలుపు అను నినాదం"తో ప్రారంభమైన 100 రోజుల ప్రణాళిక 10వ రోజు పీర్జాదిగూడలో ఉత్సవంలగా కొనసాగుతున్నందని నగరపాలక సంస్థ కమిషనర్ త్రిల్లేశ్వర్రావు అన్నారు. బుధవారం 10వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, చెత్తను వేరుచేయు విధానం, వీధికుక్కల నియంత్రణ కార్యక్రమములపై అవగాహన, నాలాల పూడికతీయుట, ట్రేడ్ లైసెన్స్ లేని షాపులను గుర్తించుట, పీర్జాదిగూడ పెద్ద చెరువు, పుల్చెరుకుంట, పర్వతాపూర్ చెరువులలో గుర్రపు డెక్కా తొలగించుటకు తీసుకునేందుకు చర్యలు,ప్రజలతో అవగాహన కలిగించేందుకు మైక్ తో ప్రకటనలు చేయుట,సూచిక బోర్డులు ఏర్పాటు చేయుట,ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై "స్వచ్ఛ పీర్జాదిగూడ'కు కలసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రొసీడింగ్ల పంపిణీ



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 10 :-** తాండూరు మండల పరిధిలోని 33 గ్రామాలకు చెందిన ఇందిమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నేడు ప్రొసీడ్డింగుల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే గుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొంటారని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్నే నాగప్ప పేర్కొన్నారు తాండూర్ పట్టణానికి సమీపంలోని వీరశైవాకళ్యాణ మండపంలో తాండూరు మండలానికి సంబంధించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపికైన లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హాజరు కావాలని పేర్కొన్నారు ఇట్టి మంజూరి పత్రాలను తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## భూభారతి రైతు సదస్సులో 25 దరఖాస్తులు

- భూ భారతిపై రైతులకు అవగాహన
- తాసిల్దార్ తారా సింగ్



**తాడు రూరల్ మేజర్ న్యూస్ జూలై10:-** భూభారతి రెవిన్యూ సదస్సును రైతులు ప్రజలు చదివినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తారా సింగ్ తెలిపారు బుధ వారం తాండూరు మండల పరిధిలోని అంతారం గ్రామంలో భూ భారతి రైతు సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తారా సింగ్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రైతులకు అవగాహన కల్పించారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అంతారం గ్రామంలో 25 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు ప్రస్తుతం కొత్త చట్టాలలో చిన్నచిన్న భూ సమస్యలు తాసిల్దార్ స్థాయిలో పరిష్కారం అవుతాయని అక్కడ కాకుంటే ఆర్డీవో ద్వారా పరిష్కరించుకునేలా ఎసులుబాటు చేశారని పేర్కొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

- డిప్యూటీ తాసిల్దార్ సంయుక్త



**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్11)** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులని అని డిప్యూటీ తాసిల్దార్ సంయుక్త, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ అన్నారు. అలియాబాద్ పురపాలక సంఘం మజీద్ పూర్‌లో డిప్యూటీ తాసిల్దార్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు లో 26 దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. తూము కుంట పురపాలక సంఘంలో ఒక్క దరఖాస్తు వచ్చిందని ఆర్ఐ రాఘవ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ కవిత, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, గ్రామస్తులు తుంకి మల్లేష్, భాస్కర్ గౌడ్,మాజీ సర్పంచ్ మల్లేష్, గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, నాటకారి వెంకటేష్ కుడుముల వెంకటేష్, రైతులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించాలి

- పాఠశాలల్లో అన్ని సదుపాయాలు సదుపాయాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్11):** పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండగ వాతావరణంలాగ జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బడి బాట, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పాఠశాలల పునః ప్రారంభోత్సవ సందర్భంగా చేపట్టాల్సిన అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా పాఠశాలల్లోని ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య నోటు పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో, గదుల పైన నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలు ఉండటంతో దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మరమ్మతు పనులు, కిచెన్ షెడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో ట్యాంకులను క్లోరినేషన్ చేసి త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు.




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు.

పాఠశాలల్లో బియ్యాన్ని పరిశీలించి నాణ్యతతో కూడిన బియ్యాన్ని మాత్రమే వాడుకోవాలని అధికారులకు సూచించారు. బియ్యంలో ఏదైనా లోపం ఉంటే తిరిగి ఇచ్చేసి మంచి బియ్యంను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలి: జిల్లా కలెక్టర్‌బడి ఈడు పిల్లలందరిని పాఠశాలల్లో చేర్పించే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడిలో చేర్చుకోవాలని అదేవిధంగా ఆరు సంవత్సరాలు దాటిన పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా దానికి అనుగుణంగా విద్యా బోధన సాగే విధంగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పాఠశాలలను సందర్శించి తనిఖీల నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, డిఆర్డిఓ శ్రీనివాస్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ జయసుధ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పక్కా ఇల్లు

- సర్వేకు గడువు 13 వరకు
- జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా
- ఇందిరమ్మ పథకానికి మున్సిపల్, రెవెన్యూశాఖల సమన్వయంతో కార్యాచరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూన్, 11):** ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న నిరుపేదలకు పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మురికివాడల పునర్నిర్మాణానికి సంబంధించి తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పని చేయాలని ఆమె ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల్లో ఉన్న మురికివాడల ఇళ్లను పునరావాస పథకం కింద పక్కా ఇళ్లుగా మార్చేందుకు స్లమ్‌లను గుర్తించి నివేదికలు తయారు చేయాలని స్పష్టంగా సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కింద శిథిలమైన, ఇరుకైన ఇళ్లను పునరావాసానికి తగిన స్థలాల్లో తిరిగి నిర్మించేందుకు అవసరమైన సమాచారం సేకరించాలని చెప్పారు.

**13వ తేదీలోగా నివేదికలు:**

ప్రతి మున్సిపాలిటీలోని వార్డుల్లో ఉన్న స్లమ్ ప్రాంతాల వివరాలను సేకరించి, స్థానిక నివాసితుల సమ్మతితో నివేదికలు సిద్ధం చేసి ఈ నెల 13వ తేదీలోగా జిల్లా అధికారులకు సమర్పించాలని ఆమె ఆదేశించారు. ప్రజలను చైతన్యపరచడంలో స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసుకోవాలని సూచించారు.



**స్వచ్ఛమైన జీవన వాతావరణం లక్ష్యం:**

భవిష్యత్తులో



అధికారులను ఉద్దేశించి మాట్లాడుచున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

మురికివాడల స్థానంలో అన్ని సౌకర్యాలతో కూడిన గౌరవవంతమైన గృహాలను నిర్మించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని రాధికా గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌజింగ్ ఈఈ రమణమూర్తి, తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జనుము, జీలుగా విత్తనాలు

- ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



**చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 11) :**
ముడిమ్యాల సహకార సంఘంలో జనుము, జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనుము 300క్వింటాల్, జీలుగా 30క్వింటాల్ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జనుము 40కేజీల బస్తా రూ.5020గాను సబ్సిడీపై రూ.2510, జీలుగా 30కేజీల బస్తా రూ.4275గాను సబ్సిడీపై రూ.2137.50 చెల్లించాలని, అసక్తిగల రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొచ్చి సంబంధిత రైతు వేదికలో ఏఈవో దగ్గర పర్మిట్ స్లిప్పు తీసుకుని పీఏసీఎస్ ముడిమ్యాల సోసైటిలో విత్తనాలను తీసుకోవాలన్నారు. క్లస్టర్‌ల వారిగా రైతు వేదికలు చేవెళ్ల రైతు వేదిక, ఆలూర్ రైతు వేదిక, దేవునిఎర్రవల్లి(కమ్మెట), గుండాల క్లస్టర్ రైతు వేదిక కందవాడ, ఖానాపూర్ క్లస్టర్ రైతువేదిక ఖానాపూర్‌లో ఏఈవోలు ఉదయం 9గంటల నుంచి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఒక పాస్‌బుక్‌పై ఎంత భూమి ఉన్నా ఒక బస్తా మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్ వాణి




**మహేశ్వరం, మేజర్ న్యూస్(జూన్11):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ వాణి తెలిపారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని10 వార్డులో, రావిర్యాల 2 వార్డులో 100 రోజుల ప్రణాళికలో భాగంగా తడి పొడి చెత్తలను వేరుచేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తడి పొడి చెత్తను వేరు వేరుగా చేసి చెత్త బండిలో వేయాలని తెలిపారు. పరిశుభ్రంగా లేని తుల్జాభవాని, సిటి టి పాయింట్ హోటల్స్‌కి రెండు వేల రూపాయాలను జరిమానాగా విధించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సౌమిక్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ స్ఫూర్తి,శ్రీహరి, వార్డు అధికారి మనోహర్, ప్రశాంత్ పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అత్త గొంతు నులిమి చంపిన అల్లుడు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 11):** అమ్మినా మొబైల్ ఫోన్ డబ్బులను ఇవ్వాలని అడిగిన అత్తను అల్లుడు గొంతు నులిమి చంపిన సంఘటన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ గుట్ట కాలనీలో నివాసం ఉండే మందుల బుజ్జి(43) మొబైల్ ఫోను అల్లుడు బాబురావు అమ్మి డబ్బులను ఇవ్వకపోవ డంతో గత కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తరచూ అత్త బుజ్జి తనను అవమాన పరుస్తోందని ఆగ్రహంతో అత్త గొంతు నులిమి హత్య చేశాడు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, బాబురావును అరెస్టు చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కెసిఆర్‌కు పట్లోళ్ల సబితా రెడ్డితో పాటు ఎంఎంసిబి ఆర్ఎస్ నాయకులు మద్దతు

- కాళేశ్వరం కమిషన్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం... ధైర్యంగా ఎదుర్కొన్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్




ఎంఎంసి నాయకులు సబితమ్మ తోపాటు సంఘీభావం.

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 11): హైదరాబాదులోని బిఆర్‌కె భవనంలో నిర్వహించిన కాళేశ్వరం కమిషన్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణను ధైర్యంగా ఎదుర్కొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు మద్దతుగా సబితమ్మ తోపాటు భారత రాష్ట్ర సమితి ఎంఎంసి నాయకులు సంఘీభావం తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆదేశంసారంగా బి ఆర్ ఎస్ అధిక సంఖ్యలో కలిసి అక్కడికి వెళ్లి కల్వకుంట్ల మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర రావుకు సంపూర్ణ సంఘేభావం మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ. భూపాల్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, జటావత్ శీను నాయక్, దిండు భూపేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజు, నాయకులు జగాల్ రెడ్డి, పవన్, యాదగిరి, చారి, మాజీ కోఆప్షన్ సభ్యులు, ఎం ఏ రజాక్, యువజన విభాగ నాయకులు షేర్ రమణ్, బిఆర్ఎస్ కాలనీ వాసులు నాయకులు అభిమానులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతి అనుమతి లేని భవనంలో కొనసాగుతున్న పాఠశాల

▸▸ నాలుగేళ్లు దాటిన ఇప్పటికి పంచాయతి నుండి తీసుకోని అనుమతులు ▸▸ అనుమతులు తీసుకోవాలని నోటీసులు అందచేసిన పంచాయతి కార్యదర్శి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 11):**

పెద్దేముల్ మండల కేంద్రంలో నాలుగు సంవత్సరాల పైగ అనుమతులు లేకుండా నిర్మించిన ఓ భవనంలో పాఠశాల కొనసాగుతుంది. ఈ విషయం అధికారులకు తెలసిన పట్టించుకోలేదు. అధికారులు పాఠశాల ఏర్పాటు చేసే సమయంలో భవనం ఏలా ఉంది . భవనానికి అనుమతులు ఉన్నాయా? లేదా? అనే విషయాలు విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదు. అంతేగాకుండా పంచాయతి పాలకులు కూడ పట్టించుకోలేదు. దీంతో సుమారు నాలుగు సంవత్సరాలకు పైగ ఆ భవనంకు అనుమతులు లేకున్నా అందుల్లో విద్యాభోదన యధావిదిగా కొనసాగుతునే ఉంది. ఇప్పటి వరకు ఎంతో మంది పంచాయతి అధికారులు బదిలీలయ్యారు. కాని ఎవరికి ఉసే లేదు. ఇది పెద్దేముల్ మండలం నుండి జహీరాబాద్ ప్రధాన రోడ్డుకు వెళ్లె దారిలో ఉంది. వివరాల్లోకి వెళితే . పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పాఠశాలకు కావలసి విదంగా ఇటుకతో నిర్మించి, పైన రేకులు షెడ్ వేశాడు. ఇది నిర్మాంచి సుమారు నాలుగు సంవత్సరాలు పైగా అవుతుంది. పాఠశాల పేరు శ్రీ వాణీ విద్యామందిర్ పేరున పాఠశాల కొనసాగుతుంది . పెద్దేముల్‌తో పాటు వివిధ గ్రామాల విద్యార్థులు వస్తున్నారు. ఇంత వరకు స్థలం యజమాన్ని భవనానికి అనుమతులు తీసుకోలేదు. ఎందరో పంచాయతి కార్యదర్శులు మారారు. ఇంతల్లో కొత్తగా వచ్చిన నూతన పంచాయతి కార్యదర్శి లాలప్ప విషయం గురించి భవన యజమానికి ఎప్రిల్ 22 న గ్రామ పంచాయతి నుండి నోటీసులు పంపాడు. దీంతో యజమాన్ని రెండు రోజులకే అధికారిని కలసి స్పందించాడు. పది రోజుల గడువు కోరాడు. కాని గ్రామ పంచాయతి నుండి నోటీసులు ఇచ్చి సుమారు 50 రోజులు గడుస్తున్న యజమాన్ని అనుమతుల కోసం ప్రాసెస్ పూర్తి చేయడం లేదు. మళ్లీ కొత్త ఏడాది పాఠశాలలు నేడు (గురువారం) నుండి ప్రారంభం కానున్నాయి. కాని ఈ ఏడాది కూడ పంచాయతి అనుమతి లేకుండా పాఠశాల కొనసాగుతుందా? అందుకు విద్యాధికారులు పాఠశాల కొనసాగేందుకు అవకాశం కల్పిస్తారా అనే విషయం తెలాల్సి ఉంది. మళ్లీ రెండు, మూడు రోజులు చూసి పంచాయతి అధికారులు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు.



పెద్దేముల్ మండల కేంద్రంలో పంచాయతి అనుమతి లేకుండా కొనసాగుతున్న పాఠశాల



# హామీకి కట్టుబడి 10 శాతం డబుల్ బెడ్రూం ఇళ్లు స్థానికులకే కేటాయించాలి : కౌకుట్ల చంద్రా రెడ్డి

● స్థానిక రెవెన్యూ భూమిలో నిర్మించిన ఇళ్లు స్థానికులకే ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్

**కీసర,మేజర్ న్యూస్(జూన్,11:**

"ప్రభుత్వం ఇచ్చిన హామీని గౌరవించి, స్థానికులకు తప్పనిసరిగా 10 శాతం డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలి," అని బీజేపీ సీనియర్ నాయకుడు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం – కేంద్ర భాగస్వామ్యంతో నాగారం మున్సిపల్ రాంపల్లి రెవెన్యూ పరిధిలో నిర్మించిన సుమారు 6వేలకు పైగా డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో స్థానికులు పక్కకు నెట్టబడుతున్నారన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. గత ప్రభుత్వ హయాంలో, స్థానిక రెవెన్యూ భూమిని తీసుకున్నందుకు గుర్తుగా స్థానిక పేద ప్రజలకు కనీసం 10 శాతం ఇళ్లు కేటాయిస్తామని జీవో ద్వారా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

గత ప్రభుత్వం ఇదే పద్ధతిని కొనసాగిస్తే, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి వెళ్లినా న్యాయస్థానం సైతం హామీపై ఆదేశాలు ఇచ్చిందని, అట్టి ఆదేశాలను ఆ ప్రభుత్వం అమలు చేయకుండా పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతనైనా పేద ప్రజలకు ఆ ఆర్డర్ ప్రకారం ఇళ్లు కేటాయించి అమలు చేస్తుందనుకుంటే, ఈ ప్రభుత్వం కూడా విస్మరిస్తోందని వాపోయారు. అప్పట్లో ఆ హామీ ప్రకారం స్థానికులకు వాటా కేటాయించబడిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని విస్మరించి ఇతర ప్రాం తాల వారికే ఇళ్లు కేటాయించడం తగదని విమర్శించారు. "మా ప్రాంత ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టి మమ్మల్ని విస్మరించడం దారుణం. ఇది ప్రజలను అవమానించే చర్య. స్థానికులకు హక్కుగా ఉన్న వాటా ఇవ్వకపోతే ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్ని బీజేపీ శ్రేణులతో కలసి మూకుమ్మడిగా ముట్టడి చేస్తాం," అని చంద్రా రెడ్డి హెచ్చరిం చారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేకపోతే ప్రజలే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతారని మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి స్పష్టం చేశారు.



# వికసిత్ భారత్‌కు బీజం వేసిన పదకొండేళ్ల బీజేపీ పాలన

● సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమమే ప్రధానం - ఏనుగు సుదర్శన్ రెడ్డి

**ఘట్కేసర్, మేజర్ న్యూస్ (జూన్ 11):**

"గత పదకొండేళ్ల మోదీ ప్రభుత్వ పాలన వికసిత భారత దిశగా భద్రపరిచిన అమృత కాలం. ఈ కాలంలో సేవా తత్పరత, పారదర్శక పాలన, పేదల సంక్షేమానికి నూతన దిశ చూపారు," అని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి (వైస్సార్) బుధవారం 'సూర్య' ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు.

"పౌరులకు సాధికారత, పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించేందుకు శాసనాలను సరళీకరించిన విధానం బీజేపీ ప్రభుత్వంలోనే సాధ్యమైంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

**అభివృద్ధికి భారీ పెట్టుబడులు**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.11.2 లక్షల కోట్ల పెట్టుబడిని మౌలిక రంగాల్లో వెచ్చించిందని వివరించారు.

**59,000 కిలోమీటర్ల రహదారులు**

37,500 కిలోమీటర్ల రైల్వే లైన్ల నిర్మాణం పూర్తి అయ్యాయని చెప్పారు. చినాబ్, అంజి వంతెనలు ఆధునిక భారత ప్రతీకలుగా నిలుస్తున్నాయని అన్నారు.

**డిజిటల్ ఇండియా – ప్రపంచానికి ఆదర్శం**

"యూపీఐ, ఆధార్, డిజిలాకర్ వంటి డిజిటల్ సేవలు విజయవంతంగా అమలవుతున్నాయి. ఇప్పటివరకు 141 కోట్ల ఆధార్ కార్డులు జారీ కాగా, రోజూ 60 కోట్ల యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి," అని తెలిపారు. భారత్ సాంకేతికతను ప్రజాస్వామ్యీకరించిన దేశంగా నిలవడంలో మోదీ పాలన కీలకమని అభిప్రాయపడ్డారు.

**ఉగ్రవాద నిర్మూలనలో దృఢమైన ధోరణి**

"సర్జికల్ దాడుల నుంచి ఆపరేషన్ సిందూర్ వరకు భారత్ స్పందన త్వరితంగా, దృఢంగా మారింది. శత్రువుపై స్వదేశీ సాంకేతికతతో ఎదురుదాడి చేయడం ప్రధాని మోదీ ధైర్యానికి నిదర్శనం," అని చెప్పారు.

**భారత్ మూడవ ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది**

"2004 నాటికి భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండగా, 2014 నాటికి అదే స్థాయిలో నిలిచింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన విధానాలతో భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారడానికి సిద్ధమవుతోంది. ప్రజలకు సేవలతో పాటు భద్రత, అభివృద్ధి, భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పించడం మోదీ నాయకత్వ విశిష్టత" అన్నారు.




# ఘనంగా ఎరుక పౌర్ణమి వేడుకలు



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 11):** మండలం చెల్లాపూర్ గ్రామం ఘనంగాలో ఏరువాక పౌర్ణమి వేడుకలు నిర్వహించరు. పౌర్ణమి సందర్బంగా ఎద్దులకు పూజ కార్యక్రమం నిర్వహించరు. అనంతరం సాయంత్రం ఎద్దులకు కలర్ వేసి ఊరేగింపు చేసి బొడ్రాయి చుట్టూ తిప్పరు. రైతులు ఈ పండుగను పెద్దగా జరుపుకుంటరు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ శరణయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏ. మల్లేశం, కె రామకృష్ణ, చింతకాయల పెద్ద రాములు, అల్లపురం రమేష్, ఎబిఎన్ రిపోటర్ హన్మంత్, యు దేవేందర్, మాజీ వార్డ్ మెంబెర్ సుంకరి శ్రీనివాస్, ఎమ్ రాఘువేందర్, సూర్య రిపోటర్ శ్యామ్ సుందర్, ఆర్ మహేష్, మాల బుడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# గోక పస్లబాద్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 11):** మండలంలో గోక పాస్లబాద్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే ప్రోగ్రామ్ నిర్వహించరు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడి సెంటర్లను మామిడాకులతో పువ్వులతో అలంకరించారు. ఎగ్ బిర్యానీ తో పిల్లలకు భోజనాలు సిద్ధం చేశారు. గ్రామంలో బ్యానర్ పట్టుకొని పిల్లలతో ర్యాలీ నిర్వహించరు. ఈ సందర్బంగా అంగన్వాడి సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ ప్రీస్కూల్ యాక్టివిటీలు ఎలా ఉంటాయి అనేదితల్లీ తండ్రలకు వివరించారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రంనికి పంపించాలని తెలిపారు. పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం అంగన్వాడి టీచర్స్ సంధ్యా రాణి సంతోష. కమల. అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌లో ఎరువుల దుకాణాలను తనికీలు చేసిన ఏడీఎ రుద్రమూర్తి


పెద్దేముల్‌లో ఎరువుల దుకాణాలను తనికీలు చేస్తున్న వ్యవసాయ, పోలీస్ అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 11):**

పెద్దేముల్ మండల కేంద్రంలో బుదవారం ఎరువుల దుకాణాలను వ్యవసాయ– పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా తనికీలు జరిపారు. ఈ తనికిల్లో తాండూరు ఏడీఎ రుద్రమూర్తి , పెద్దేముల్ ఏఓ పవన్‌ప్రీతం, పెద్దేముల్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్ పాల్గోని తనికిలు చేశారు. ముందుగా దుకాణంలో ఉన్న ఎరువులు, పత్తి విత్తనాల స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. ప్రతి నిత్యం విక్రయాలు, స్టాక్ ఉన్న రిజిష్టర్‌ను తప్పకుండా ఉండాలని ఎరువుల దుకాణాల యజమానులకు సూచించారు. రైతు ఖరీదు చేస్తున్న ఎరువుతో పాటు విత్తనాలకు కూడ రషీదులు ఇవ్వాలన్నారు. రైతుల నుండి ఏలాంటి పిర్యాదులు రాకుండా చుడాలని, పిర్యాదులు వస్తే తప్పకుండా విజట్‌లు అకస్మాత్తుగా చేయడం జరుగుతుందన్నారు.

# బడంగ్ పేట్ 28వ డివిజన్ బి ఆర్ ఎస్ నేతలు సమైక్యంగా మద్దతు ప్రకటింపు

★కెసిఆర్ కు మద్దతుగా బిఎంసి బి.ఆర్.ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 11): తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు మద్దతుగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి గళం మెత్తారు. బడంగ్ పేట్ 28వ డివిజన్ కు చెందిన పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో కలిసి కల్వకుంట్ల కు తమ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్ బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, బొట్టు వెంకటేష్ గౌడ్, కర్ణకోట నరేష్, పవన్ కుమార్, మేళ ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, అమడపురం రాజ్ గౌడు, సాయి, కృష్ణ, కిట్టు, శివ, రమేష్, బాబు, తదితరులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు మరింత చేరువవ్వాలానే లక్ష్యంతో పనిచేస్తున్నామని బి ఆర్ఎస్ నేతలు తెలిపారు. కేసీఆర్ నాయకత్వం తప్ప తెలంగాణను రక్షించగల సామర్థ్యం మరి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. వచ్చే రాజకీయ పరిణామాల్లో కెసిఆర్ కు మద్దతుగా ప్రజల్లోకి వెళ్లాలని ఎస్ అర్జున్ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత పరిశుభ్రత పాటించాలి : మున్సిపల్ కమిషనర్ శంకర్






ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 11) ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛత పరిశుభ్రత ,పాటించాలనిమునిసిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. గురువారంనుండి పాఠశాలలు పున:ప్రారంభం కానున్న నేపథ్యం లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా వేసవి సెలవుల దృశ్యం చెత్తాచెదారం పేరుకుపోవడంతో వెంటనే మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందిని అన్నీ పాఠశాలల్లో వాటర్ ట్యాంక్ లు శుభ్రం చేయించడంతోపాటు పాఠశాల పరిసరాలు శుభ్రం చేయించినట్లు ఆయన వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పరిశుభ్రత పచ్చదనం, పట్ల శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. వనమహోత్సవం లో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించినట్లు ఆయన చెప్పారు నేడు బాలుర ఉన్నత పాఠశాల లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వనమహోత్సవం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారనీ కమిషనర్ శంకర్ తెలిపారు.

# వంద రోజుల ప్రణాళికలో భాగంగా10వ రోజు కార్యకలాపాలు

### తడి చెత్త పొడి చెత్త అవగాహన ర్యాలీ ఇంటింటి ప్రచారం

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 11):100 రోజుల ప్రణాళికలో భాగంగా నిన్న పదో రోజు అల్మస్ గూడలోనీ వివిధ కాలనీలో పొడి చెత్త తడి చెత్త అవగాహన ర్యాలీ ఇంటింటి ప్రచారం కార్పొరేషన్ సిబ్బందితో పాటు కమిషనర్ సరస్వతి పర్యటించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం వందరోజుల ప్రణాళికలలో వివిధ వార్డులలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో పదో రోజు కార్యకలాపాలు జరిగాయి. రాజీవ్ గృహకల్ప, అల్మాస్గూడలో తడి చెత్త పొడి చెత్త అవగాహన ర్యాలీ ఇంటింటి ప్రచారంతో ప్రతిజ్ఞ మానవ హారం నిర్వహించారు. అల్మాస్ గూడ పబ్లిక్ టాయిలెట్స్ పారీశుద్ధ్య సిబ్బందితో పరిశుభ్రత, రోడ్ల పైకి వచ్చిన చెట్ల కొమ్మలను కొట్టేయడం, వివిధ కాలనీలలో కార్పొరేషన్ సిబ్బందితోపాటు కమిషనర్ పి సరస్వతి నడవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాలే కాక నీటి మట్టాలలో క్లోరినేషన్ పరీక్ష, అదేవిధంగా కాలనీవాసులతో పోచమ్మ చెరువు ను శుద్ధి చేయిస్తాని చెప్పడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలోతరగతి గదులు పరిసరాలు పరిశుభ్రం చేయించారు. అలాగే బాలాపూర్ సీఎన్ రెడ్డి కాలనీ 15వ డివిజన్లోని నాలాలు శుభ్రం చేయడం జరిగిందని, జెసిబి ట్రాక్టర్ ద్వారా పేరుకుపోయిన చెత్తను తీసి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్, డి ఈ వెంకన్న, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి,మేప్మా శంకర్,ఈ ఈ మౌనిక,వార్డు ఆఫీసర్లు శానిటేషన్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# కబ్జా చేసిన స్థలాన్ని కాపాడాలని అధికారులకు కాలనీవాసుల వినతి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 11) కబ్జా చేసిన స్థలాన్ని కాపాడాలని మునిసిపాలిటీలోని 8 వార్డ్ కాలనీవాసులు బుధవారం తాసిల్దార్ సిహెచ్ లలిత,మున్సిపల్ కమిషనర్ శంకర్ కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి భవన నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేశారని అతని నుండి ఆ స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . మాజీ ఎంపీ దివంగత నంది ఎల్లయ్య, ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి లు కలిసి ప్రస్తుతం కబ్జా చేసిన స్థలంలో అప్పట్లోనే అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని వారు గుర్తు చేశారు. అయినా కబ్జాదారుడు స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా చుట్టూ తాత్కాలిక ప్రహరీ ఏర్పాటు చేశాడని వెంటనే ఆ స్థలాన్ని అతని నుండి స్వాధీనపరచుకొని ఆ స్థలంలో అంగన్వాడి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేను వారు కోరారు. కబ్జాకు గురైన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రహరీ నిర్మాణాన్ని తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు చెప్పారు. వినతిపత్రం అందజేసి వారిలో కాలనీవాసులు,తదితరులు ఉన్నారు.

# 5వ,11వ,16వ,29వ డివిజన్లో వందరోజుల ప్రణాళిక కార్యకలాపాలు

### కాలనీవాసులకు పరిసరాల పరిశుభ్రత అవగాహన ర్యాలీ

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 11): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ,12వ,16వ 29వ డివిజన్లో కార్పొరేషన్ సిబ్బందితోపాటు కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ పర్యటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిన్న వివిధ కాలనీలలో కార్యకల్పాలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా పరిసరాలు పరిశుభ్రతను పలు కాలనీలలో బుధవారం జరిగాయి అన్నారు. ఐదవ డివిజన్లో ఆదిత్య నగర్, ఓం సాయి నగర్ కాలనీలో డ్రైనేజీ పేరుకుపోయిన స్లిల్ ను బాకెట్ మిషన్ గల్ఫ్ ర్ మిషన్ల ద్వారా తొలగించారు. అదేవిధంగా 12 16 29 డివిజన్లో గల చింతల్ కుంట, హుడ కాలనీ, దాతునగర్ కాలనీలలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచారు. అదేవిధంగా అక్కడ పారిశుద్ధ కార్మికులతో పరిసరాలను పరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకన్న, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, శానిటేషన్ జవాన్స్, వాటర్ సప్లై సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి శరవేగం

**100 రోజుల ప్రణాళికపై అదనపు కలెక్టర్ రాధికా గుప్త సమీక్ష**
**- కమిషనర్ భాస్కర్ రెడ్డి వివరాలు**




పనుల పురిగతిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**కీసర,మేజర్‌న్యూస్(జూన్,11):** నాగారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కింద చేపట్టిన అభివృద్ధి పనులపై గురువారం స్థానిక సంస్థల పనితీరును అదనపు కలెక్టర్ రాధికా గుప్త సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు.

- నాలాల శుభ్రతపై ప్రాధాన్యత

వర్షాకాలం నేపథ్యంలో 12.1 కిమీ నాలాల శుభ్రత చేపట్టగా, 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఇప్పటికే 2.9 కిమీ పూర్తయ్యాయని కమిషనర్ తెలిపారు.

- దయారాకుంట అభివృద్ధికి రూ. 3 కోట్ల అంచనా

పచ్చదనం, పార్క్, వాకింగ్ ట్రాక్ లతో దయారాకుంటను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

- వీధి శునకాల నియంత్రణ చర్యలు

ABC కేంద్రంలో శునకాల శస్త్రచికిత్సలు కొనసాగుతున్నాయని, వాతావరణ అనుకూలతకు ఎయిర్ కండిషనింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

- డ్రై రిసోర్స్ సెంటర్ అభివృద్ధి

రూ. 24 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన డ్రై రిసోర్స్ సెంటర్‌లో జీవసర్ది వినియోగంపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు.

- వనమహోత్సవ మొక్కల సంరక్షణ

వార్డు 3 పరిశ్రమల ప్రాంతంలో నాటిన మొక్కల సంరక్షణను అదికారులు పరిశీలించారని తెలిపారు.

- RL నగర్ రోడ్డు నిర్మాణం

280 మీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, స్థానికుల డిమాండ్‌కు న్యాయం జరిగిందన్నారు.

- ప్రధాన రహదారి పునరుద్ధరణ

చక్రిపురం చౌరస్తా–హైమద్‌కూడా మార్గంలో ప్యాచ్ వర్క్, రేడియం పెయింటింగ్ పూర్తయిందన్నారు.

- సిసి రోడ్లు–డ్రైన్లకు భారీ వ్యయం

రూ.10.22 కోట్లకు సిసి రోడ్లు, రూ.2.81 కోట్లకు డ్రైన్లు నిర్మించినట్లు వివరించారు.

- గ్రామ పంచాయతీలకు రూ. 2.50 కోట్ల నిధులు

విలీనమైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదలై పనులు ప్రారంభమైనట్లు చెప్పారు.

- నూతన పార్కుల ప్రణాళిక

2025–26లో 4 ఆధునిక పార్కులు, 12 చిల్డ్రెన్స్ పార్కులు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఇప్పటికే మూడు పార్కులు పూర్తయ్యాయని, మిగిలినవిని త్వరలో పూర్తి చేస్తామని భాస్కర్ రెడ్డి తెలిపారు.



100 రోజుల ప్రణాళిక పనులు చేయిస్తున్న కమిషనర్

# రైతులకు శాస్త్ర సలహాలు

**చీర్యాల, కుందన్‌పల్లిలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం**



**కీసర,మేజర్ న్యూస్ (జూన్ 11):** కీసర మండలంలోని చీర్యాల, కుందన్‌పల్లి గ్రామాల రైతులకు బుధవారం మండల రైతు వేదికలో నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం గ్రామీణ రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించే విధంగా సాగింది. మండల వ్యవసాయ విస్తరణ అధికారిణి వి. మాధవి లత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారి సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డా. ఇ. శ్రీదేవి, ప్రొఫెసర్ డా. సందీప్, ఎన్. విక్రమ్, నిహారిక, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు. అలాగే మండల వ్యవసాయ అధికారులు వందన, నిహారిక (ఏఈవోలు) కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు పలు విషయాల్లో సూచనలు చేశారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, యూరియాను విడతలవారీగా వినియోగించడం ద్వారా దిగుబడి మెరుగవుతుందని తెలిపారు. మామిడి, పపయా వంటి తోటలలో అంతర పంటలుగా అలోవెరా, అశ్వగంధ సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.

ఒకేసారి అధికంగా యూరియా వాడితే పంటలకు నష్టం కలగవచ్చని, 3%–%4 విడతలుగా వాడాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకునే పద్ధతులు, నీటి ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. క్రిమిసంహారక మందుల వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, అవసరమైనప్పుడే ఉపయోగించాలన్నారు. మట్టి పరీక్షల ఆధారంగా పంటల మార్పిడి చేయడం వల్ల నేల సారాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. మార్కెట్ డిమాండ్‌ను గుర్తించి పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం రైతులకు ప్రాథమిక సాంకేతిక అంశాలపై స్పష్టతనిచ్చిందని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్లెపల్లెన ఏరువాక సంబురం

**పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జూన్ 11):** పెద్దేముల్ మండలంలో రైతులు ఏరువాక పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. రైతులు ఎద్దులకు స్నానాలు చేయించి ఎద్దులు, ఎడ్లబండ్లకు రంగులు అద్ది వాటికి ప్రత్యేక అలకంరణలు చేసి పూజలు చేశారు. సాయంత్రం వేళ డప్పు చప్పుళ్ళ మద్యన గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాల యం వద్ద ఎడ్లు, ఎడ్ల బండ్లతో ప్రదక్షిణ చేయించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామాల్లోని ప్రధాన వీధులగుండా ఎద్దులు,ఎడ్లబం డ్లు, వ్యవసాయానికి వాడుతున్న ట్రాక్టర్లను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. జనాలు బారులు తీరి ఊరేగింపును తిలకించారు.



## వాటర్ స్పోర్ట్స్ నందు జిల్లా నుండి 9 మంది ఎంపిక

**జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సుధీర్**



ఎంపికైన విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఎం. సుధీర్.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 11):** 2025–26విద్య సంవత్సరానికి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ (క్రీడా పాఠశాలలో) బోయినపల్లి, హైదరాబాదు నందు కాయకింగ్, కేనోయింగ్, ఫెన్సింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ నందు అడ్మిషన్లు కొరకు జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పరిక్షలలో జిల్లా నుండి ఎంపికైన (09) మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ యమ్.సుదీర్ అభినందించారు. చదువుతో పాటు కటోర శిక్షణ పొంది వాటర్ స్పోర్ట్స్ నందు జాతీయ స్థాయిలో బహుమతులు గెలుపొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డిటిడిఓ కమలాకర్ రెడ్డి, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు

## భూ సమస్యల నమోదులో తప్పులు జరగొద్దు

- **రైతుల అర్జీలను పక్కాగా నమోదు చేసుకోవాలి**
- **దౌలపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సుల పరిశీలన**
- **తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**




**యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 12)** భూ భారతి రెవెన్యూ సదస్సులలో సమస్యల వివరాల నమోదులో తప్పులు జరగకుండా చూసుకోవాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. తహసీల్దార్ వెంకటస్వామి ఆర్ఐ వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సును తాండూరు సబ్ కలెక్టర్ కలెక్టర్ తనిఖీ చేశారు.సదస్సులో దరఖాస్తులు డౌలాపూర్ 5 ముదయిపేట్ 1 వచ్చాయి అన్నారు,ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్,నవనీత, నర్సిములు రైతులు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ఏరువాక పౌర్ణమి




**యాలాల మేజర్ న్యూస్:(జూన్ 12)** ఏరువాక పౌర్ణమి పండుగను బుధవారం జుంటుపల్లి, యాలాల దేవనూర్,అక్కంపల్లి,పగిడిపల్లి గ్రామలలో జుంటుపల్లి గ్రామం రామ స్వామి దేవాలయం మాజీ చేర్మెన్ డాక్టర్ రవీందర్ రావు ఆధ్వర్యంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రైతులు పశు వులను,ట్రాక్టర్లను శుభ్రంగా కడిగి వాటిని అందంగా అలంకరించి పూజలు చేశారు. పశువులకు పోలెలు తినిపించారు.సాయంత్రం పశువులను, ట్రాక్టర్లను గ్రామాల్లో ఊరేగించి దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. సాయంత్రం ఏరువాక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,భీములు రవి గౌడ్,వెంకట్ రాములు గౌడ్, బస్వరాజ్ గౌడ్ శాంతప్ప,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.